క్లుప్తంగా

రేపటి నుంచి భక్తిజ్ఞాన వేదాంత మహాసభలు

ఏలేశ్వరం: భక్తిజ్ఞానవేదాంత 50వ మహాసభలు సిరిపురంలోని చిద్గగానంద గీతాశ్రమంలో శనివారం నుంచి మూడురోజుల పాటు నిర్వహించనున్నారు. విజయనగరం జిల్లా గంగచోళ్లపెంట జ్ఞానానంద గీతాశ్రమం పీఠాధిపతి యోగానందా భారతీస్వామి ఆధ్వర్యంలో వేదాంత మహాసభలు నిర్వహించనున్నారు. ఈ సభలకు పలు ఆశ్రమాల నుంచి పీఠాధిపతులు హాజరుకానున్నారు. మేడపాడు గీతాశ్రమం పీఠాధిపతి కృష్ణానందగిరిస్వామి, శంకరానందగిరి స్వామి, లక్ష్మీనర్సాపురం ఆశ్రమం నుంచి సూర్యహాసభల్లో ఆధ్యాత్మిక ప్రవచనాలు ఇవ్వనున్నారు. మహాసభల్లో భాగంగా ప్రతిరోజు ప్రణోవపాశన, సూర్యనమస్కారాలు, భజనలు, గీతాపారాయణం, యజ్ఞాలు నిర్వహించనున్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

గండేపల్లి: వార్షిక మరమ్మతుల కారణంగా ఉప్పలపాడు ఫీడర్ పరిధిలో శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏఈ సునీత తెలిపారు. ఉదయం 7.30 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకూ ఉప్పలపాడు సబ్‌స్టేషన్, ఎన్టీ రాజాపురం, బొర్రంపాలెం సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలు, వ్యవసాయ బోర్లకు విద్యుత్ నిలిపివేస్తున్నట్టు తెలిపారు.

ప్రతి గడపకూ సంక్షేమం



అచ్చంపేటలో మహిళలకు కరపత్రాలు అందజేస్తున్న వరుపుల వెంకటలక్ష్మి పర్వత జానకీదేవి

శంఖవరం: రాష్ట్రంలో ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు అందించిన సారధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్ సీపీ నాయకులు వరుపుల వెంకటలక్ష్మీ, పర్వత జానకీదేవి అన్నారు. శుక్రవారం అచ్చంపేట గ్రామంలో స్థానిక నేతలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాల కరపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు బొట్టా చైతన్య, ఈగల విజయదుర్గ, వైఎస్సార్ సీపీ నాయకులు ఈగల అప్పారావు, పర్వత వివేక్, పల్లా అప్పలరాజు, కోన బాబ్జి, ఈగల రాజు, ఈగల గంగ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత



వ్యాన్‌ను అదుపులోకి తీసుకున్న విజయకుమారి

కిర్లంపూడి: అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి, 6ఏ క్రిమినల్ కేసు నమోదు చేసినట్టు ఎంఎస్ఓ పి.విజయకుమారి తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం..పెద్దాపురం మండలం గోరింట గ్రామానికి చెందిన గంటా సాయిబాబు అక్రమంగా కనుగోలు చేసిన రేషన్ బియ్యాన్ని జగపతినగరం కొత్తపేటలో నిల్వ ఉంచుకునేవాడు. బుధవారం రాత్రి సుమారు 26 క్వింటాళ్ల 10 కేజీలు రేషన్ బియ్యాన్ని తరలిస్తుండగా పలువురు స్థానికులు పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. పోలీసులు ఇచ్చిన సమాచారంతో గురువారం వ్యాన్‌ను అదుపులోకి తీసుకుని దివిలిలోని పీడీఎస్ ఎంఎల్ఎస్ కేంద్రానికి తరలించారు. నిందుతుడిపై 6ఏ కేసు నమోదు కిర్లంపూడి పోలీస్ స్టేషన్‌కు అప్పగించినట్టు ఆమె తెలిపారు. ఏఎస్సై కుమార్ ఉన్నారు.

మామిడి, జీడి మామిడి తోటల్లో అగ్నిప్రమాదం

గోకవరం: తిరుమలాయపాలెం గ్రామంలో జీడి, మామిడి తోటల్లో గురువారం అగ్ని ప్రమాదం జరిగింది. వివరాల ప్రకారం గ్రామ శివారున వాకాడ పెద్ద ఆనందం, పురంశెట్టి చంద్రశేఖర్, లక్ష్మీ రామకృష్ణకు చెందిన మామిడి, జీడిమామిడి తోటలకు చుట్టూ ఉన్న కట్టవకు నిప్పు అంటుకుని మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న జగ్గంపేట అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో సుమారు రెండెకరాల్లో పంట దెబ్బతిని రూ.50 వేలు నష్టం వాటిల్లినట్టు అధికారులు గుర్తించారు.

వైభవంగా పాదాలమ్మతల్లి జాతర

కోటనందూరు: కాకరాపల్లిలో శ్రీపాదాలమ్మతల్లి జాతర మహోత్సవం అంగరంగ వైభవంగా గురువారం నిర్వహించారు. ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున అమ్మవారిని దర్శించి మొక్కులు చెల్లించారు. ఆలయం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో నాలుగు వేల మంది భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

నేడు అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ

గండేపల్లి: ఉప్పలపాడులో నూతనంగా నిర్మించిన ఆలయంలో శుక్రవారం నూకాలమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ చేయనున్నట్టు ఆలయ ధర్మకర్త, గ్రామ సొసైటీ అధ్యక్షుడు, వైఎస్సార్ సీపీ నాయకులు పాము సూరిబాబు తెలిపారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట అసెంబ్లీ అభ్యర్థి తోట నరసింహం, కాకినాడ పార్లమెంట్ సభ్యులు చలమలశెట్టి సునీల్, యువనాయకులు తోట రాంజీ తదితరులు పాల్గొంటారన్నారు.

వైఎస్సార్ సీపీ విజయమే ధ్యేయం

- రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా
- పార్టీలో భారీగా చేరికలు



టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరిన నాయకులు, కార్యకర్తలతో మంత్రి దాడిశెట్టి రాజా



కొత్తూరులో పార్టీలో చేరిన వారికి కండువాలు వేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు

తుని: వైఎస్సార్ సీపీ విజయమే ధ్యేయంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా అన్నారు. తుని మండలం ఎస్.అన్నవరం క్యాంపు కార్యాలయంలో గురువారం తొండంగి మండలం పాత కోదాడకు చెందిన పిల్లి సత్తిబాబు ఆధ్వర్యంలో 30 కుటుంబాలు, కృష్ణాపురానికి చెందిన 10 కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి మంత్రి రాజా కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తొండంగి మండలం టీడీపీ ప్రధాన కార్యదర్శి మురాలశెట్టి సత్యనారాయణ మంత్రి రాజాను మర్యాద పూర్వకంగా కలిశారు. త్వరలో తమ అనుచరులతో కలిసి వైఎస్సార్ సీపీలో చేరతామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న సంక్షేమ పాలన, మంత్రి రాజా న్యాయకత్వానికి ఆకర్షితులై పార్టీలో చేరామన్నారు. రానున్న ఎన్నికల్లో రాజా విజయానికి కృషి చేస్తామన్నారు. వైఎస్సార్ సీపీ విజయం కోసం కృషి చేసే నాయకులు, కార్యకర్తలకు తగిన ప్రాధాన్యత ఇస్తామని మంత్రి రాజా అన్నారు.

కొంతంగిలో 200 మంది చేరిక

శంఖవరం: కొంతంగి పంచాయతీ కొత్తూరు గ్రామానికి చెందిన పలువురు శుక్రవారం వైఎస్సార్ సీపీలో చేరారు. గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు ఆకేటి శ్రీను ఆధ్వర్యంలో మద్రపుశెట్టి అప్పారావు, జంకర్ర అప్పారావు, జలకర్ర రమణ, కర్రి సత్యనారాయణ తదితరులు 200 మంది టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలని సూచించారు. ఎంపీపీ పర్వత రాజుబాబు,మండల కన్వీనర్ నరాల శ్రీను,సర్పంచ్ దూడల రామస్వామి,వైఎస్సార్‌సీపీ నాయకులు ఆచంట వెంకేశ్వరరావు, దూడల శివ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి రాజాకు ఆశీర్వాదం



క్యాంపు కార్యాలయంలో ముస్లింలతో రంజాన్ వేడుకల్లో పాల్గొన్న మంత్రి దాడిశెట్టి రాజా

తుని: రంజాన్ పండగను పురస్కరించుకొని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజాకు ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేసి, ఆశీర్వాదం అందించారు. ఎస్.అన్నవరం క్యాంపు కార్యాలయంలో ముస్లింలు మంత్రి రాజాను కలిసి సాంప్రదాయ దుస్తులతో అల్లాను ప్రార్థించారు. ప్రజలకు మంచి చేయాలని, అల్లా ఆశీస్సులు ఎల్లప్పుడు ఉంటాయని మత పెద్దలు దీవించారు. నెల రోజుల పాటు కఠిక ఉపవాస దీక్షలు చేసి, అల్లా కృపకు పాత్రులైన ముస్లింలు సంతోషంగా ఉండాలని రాజా ఆకాక్షించారు.

నేడు మంత్రి రాజా ఎన్నికల ప్రచారం

తొండంగి: రావికంపాడులో శుక్రవారం రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగం గంగబాబు తెలిపారు. శుక్రవారం సాయంత్రం నాలుగు గంటలకు ప్రచారం జరుగుతుందని, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని తెలిపారు.

వైఎస్సార్ సీపీలో పలువురి చేరిక



పార్టీ చేరిన వారికి కండువాలు వేసి ఆహ్వానిస్తున్న వరుపుల సుబ్బారావు



పార్టీలోకి చేరిన వారితో తోట నరసింహం

రౌతులపూడి: లచ్చిరెడ్డిపాలెంలో టీడీపీకి చెందిన 40 కుటంబాలు వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు సమక్షంలో గురువారం వైఎస్సార్ సీపీలో చేరారు. టీడీపీకి చెందిన గుర్రం వెంకటరమణ, గుర్రం తాతబాబు, గుర్రం గోవింద్, గుర్రం రంగబాబు, గుర్రం బద్రరావు, చిట్రా గోవింద్, గొర్లె వీరబాబు, గొర్లె బాబులు,గొర్లె ముసిలి, పంపనబోయిన సింహాద్రి, గింజాల దేవుడు, బత్తులు రమణ, గొర్లె సత్తిబాబు, గింజాల పోతురాజు తదితరులకు వరుపుల సుబ్బారావు పార్టీ కండువాలు వేసి సాదారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వరుపుల మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గత ఎన్నికల్లో ఇచ్చిన మాటకు కట్టుబడి ఆయన అమలు చేసిన నవరత్నాలు పథకాలు, అభివృద్ధికి ఆకర్షితులై ఇతర పార్టీలకు చెందిన ఎంతో మంది వైఎస్సార్ సీపీలో చేరుతున్నారన్నారు. కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకు పార్టీలో సముచిత స్థానం ఉంటుందన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి కార్యకర్తల సైనికుల్లా పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు గొల్లు చినదివాణం, పార్టీ నేత వాసిరెడ్డి జమీలు, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ వాసిరెడ్డి భాస్కరబాబు, మండల పరిషత్ వైస్ చైర్మన్ సూరెడ్డి తిరుమల సాయి, మండల పార్టీ కన్వీనర్ పోలుపర్తి తాతాజీ, కూరగాయల వెంకటరమణ, స్థానిక నాయకులు గొర్లె శ్రీను, నరహరశెట్టి చంద్రం, గాది నూకరాజు, గొర్లె గోవింద్, సర్పంచులు సర్పం శ్రీను, రాపర్తి రామకృష్ణ, వడ్లు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో చేరికలు

కిర్లంపూడి: జగ్గంపేట మండలం, రామవరం గ్రామానికి చెందిన 50 టీడీపీ, జనసేన కుటుంబాలు కిర్లంపూడి మండలం వీరవరంలోని గురువారం వైఎస్సార్ సీపీ జగ్గంపేట ఇన్‌ఛార్జి తోట నరసింహం, ఆయన తనయుడు తోట రాంజీ సమక్షంలో వైఎస్సార్ సీపీలోకి చేరారు. టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన పెద్దిరెడ్డి రాజు, సోడసాని వెంకట బాబు, దొడ్డ విష్ణు, అడపా శంకరయ్య, పెందుర్తి సురేష్, కానూరి వీర నాగేశ్వరరావు పలువురుకి నరసింహం, రాంజీ పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. మండల పార్టీ ఇన్‌ఛార్జి తోట బాబ్జీ, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు రావుల గణేష్ రాజా, రామకృష్ణ, సూరిబాబు, మహాలక్ష్మి తదితరులు ఉన్నారు.

వైఎస్సార్ సీపీతోనే రాష్ట్రాభివృద్ధి

- ఎమ్మెల్యే అభ్యర్థి తోట నరసింహం తనయుడు రాంజీ
- పాలెంలో ఎన్నికల ప్రచారం



పాలెంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న తోట రాంజీ

కిర్లంపూడి: వైఎస్సార్ సీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం అని వైఎస్సార్ సీపీ జగ్గంపేట ఎమ్మెల్యే అభ్యర్థి తోట నరసింహం తనయుడు రాంజీ అన్నారు. మండలంలోని పాలెంలో గురువారం ఆయన ఎన్నికల నిర్వహించారు. పార్టీ నేత అడబాల సుబ్బారాయుడు ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో కలిసి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రజలకు ప్రభుత్వ పథకాలు వివరించారు. ఈ సందర్భంగా రాంజీ మాట్లాడుతూ సీఎం జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ జగ్గంపేట ఎమ్మెల్యే అభ్యర్థి తోట నరసింహంను, కాకినాడ పార్లమెంట్ అభ్యర్థి చలమలశెట్టి సునీల్‌ను గెలిపించి, జగన్‌ను సీఎం చేయాలని అభ్యర్థించారు. అనంతరం పాలెం చేరుకుని పార్టీ విజయానికి తీసుకోవలసిన విధి విధానాలపై స్థానిక నాయకులతో చర్చించారు. మండల పార్టీ ఇన్‌చార్జి తోట బాబ్జీ, మండల సచివాలయాల కన్వీనర్ జోకా శ్రీను, సర్పంచ్ అడబాల సంధ్య, అడారి రాజుబాబు, అడారి వీరబాబు, కరణం కోటేశ్వరరావు, ఓలేటి రాజు, తోట అయ్యన్న, బేరి బాబ్జీ, పాతంశెట్టి కృష్ణమూర్తి, దాడి చినబుజ్జి, గంగాధర్, శ్రీను తదితరులు ఉన్నారు.

సీఎం జగన్‌కు అండగా నిలవండి

- మంత్రి దాడిశెట్టి రాజా తనయుడు శంకర్ మల్లిక్
- ఎస్సార్‌పేటలో ఎన్నికల ప్రచారం



ఎస్సార్‌పేటలో ప్రచారం చేస్తున్న శంకర్ మల్లిక్

కోటనందూరు: వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో సీఎం జగన్ మోహన్‌రెడ్డికి మరోసారి అండగా నిలవాలని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా తనయుడు శంకర్‌మల్లిక్ విజ్ఞప్తి చేశారు. మండలంలోని ఎస్సార్ పేటలో గ్రామ సర్పంచ్ రుత్తల రాజేశ్వరి ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులతో కలిసి ఇంటింటా పర్యటించి ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులను వివరించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓటేసి అందరికీ మంచి చేస్తున్న సీఎం జగన్, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న తన తండ్రి దాడిశెట్టి రాజాలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లగుడు శ్రీనివాసు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ చింతకాయల చినబాబు, తుని ఏఎంసీ వైస్ చైర్మన్ వెలగా వెంకటకృష్ణాజీ, ఏపీబీ జిల్లా చైర్మన్ లంక ప్రసాద్, వైఎస్సార్ సీపీ నాయకులు రుత్తల జోగిరాజు, నల్లమిల్లి గోవిందు, రాంబాబు, అచ్చిరాజు, సత్తిబాబు, దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా ప్రభుత్వ పథకాలు వివరించండి



సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు

గోకవరం: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయానికి పార్టీ శ్రేణులంతా సమష్టిగా కృషి చేయాలని ఆ పార్టీ నాయకుడు సుంకర వీరబాబు, సొసైటీ చైర్మన్ దాసరి చినబాబు పిలుపునిచ్చారు. గోకవరంలో స్థానిక ఎస్‌వీఆర్ ఫంక్షన్ హాలులో గురువారం ఆ పార్టీ మండల సమావేశం జరిగింది. ఎన్నికలు సమీపిస్తున్నందున పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తోట నరసింహంను, ఎంపీగా చలమలశెట్టి సునీల్‌ని గెలిపించి తద్వారా జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంగా చేయాలన్నారు. పార్టీ మండల కన్వీనర్ పాటి రాంబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో నాయకులు అక్షింతల రాజా, కర్రి సూరారెడ్డి, నరాలశెట్టి నర్సయ్య, సుంకర వెంకటరమణ, టౌన్ కన్వీనర్ వీర్ల వెంకటేశ్వర్లు, బత్తుల నానాజీ, ఎస్ఎస్ ఆలీషా, మచ్చా మోహన్, బొడ్డపాటి వీరచంద్రం, అంబటి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ విజయం ఖాయం

- వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తోట నరసింహం సతీమణి తోట వాణి
- మురారిలో ఎన్నికల ప్రచారం



మురారిలో ప్రచారం చేస్తున్న తోట వాణి

గండేపల్లి: జగ్గంపేట నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ అత్యధిక మెజార్టీతో విజయం సాధిస్తుందని జగ్గంపేట అసెంబ్లీ అభ్యర్థి తోట నరసింహం సతీమణి వాణి ధీమా వ్యక్తం చేశారు. మురారిలో గురువారం వాణి ఆమె కోడలు శ్రీనిధి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు గురించి వివరించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చలగళ్ల దొరబాబు, జేసీఎస్ మండల కన్వీనర్ తాళ్లూరి మధు, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు ఒబిణ్ని వీరబాబు, ఎన్టీ రాజాపురం, యర్రంపాలెం జేసీఎస్ గ్రామ కన్వీనర్లు తాళ్లూరి కృష్ణ, నిమ్మలపూడి శ్రీహరి, డీసీఎంఎస్ మాజీ డైరెక్టర్ రామకుర్తి మూర్తి, బొర్రంపాలెం సర్పంచ్ పోకల సుబ్బు, సూరంపాలెం మాజీ సర్పంచ్ కుంచే చినబాబు, పార్టీ నేతలు గుత్తుల గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకూ సంక్షేమం.. జగనన్నకే సాధ్యం

ప్రత్తిపాడు రూరల్: గడప గడపకూ సంక్షేమాన్ని అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు అన్నారు. యూజే పురంలో గురువారం పార్టీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారికి గ్రామంలో ఆయనకు పార్టీ శ్రేణులు, ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఐదేళ్లలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాల పంపిణీ చేశారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగన్‌తోనే సుపరిపాలన సాధ్యం


- కాకినాడ పార్లమెంటరీ అభ్యర్థి సునీల్
- జగ్గంపేట అసెంబ్లీ అభ్యర్థి తోట



సునీల్, నరసింహంను గజమాలతో సత్కరిస్తున్న ఎంపీపీ

గండేపల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సుపరిపాలన సాధ్యమని కాకినాడ జిల్లా పార్లమెంటరీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్, జగ్గంపేట అసెంబ్లీ అభ్యర్థి తోట నరసింహం అన్నారు. మురారిలో గురువారం ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాశ్రేయస్సే పరమావధిగా భావించి అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారునికి పథకాలు అందజేశారన్నారు. కాకినాడ పార్లమెంట్ పరిధిలో గ్రామాలు అభివృద్ధి పరిచేందుకు ప్రత్యేక నిధులు కేటాయించి పల్లెలను అన్ని రకాలు ఆదుకుంటామన్నారు. అనంతరం వీరిద్దరినీ ఎంపీపీ, తదితరులు పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఒమ్మి రఘురాం, ఎంపీపీ చలగళ్ల దొరబాబు, జేసీఎస్ మండల కన్వీనర్ తాళ్లూరి మధు , జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు ఒబిణ్ని వీరబాబు, డీసీఎంఎస్ మాజీ డైరెక్టర్ రామకుర్తి మూర్తి, సూరంపాలెం మాజీ సర్పంచ్ కుంచే చినబాబు, జాన్‌వెస్లీ, పార్టీ నేతలు పాల్గొన్నారు.

ఘనంగా రంజాన్ వేడుకలు



ఏలేశ్వరం ఈద్గా మైదానంలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



జగ్గంపేట మసీదులో ప్రార్థనలు నిర్వహిస్తున్న ముస్లింలు



తుని ఈద్‌గాలో సామూహిక ప్రార్థనలు చేస్తున్న ముస్లిం

ఏలేశ్వరం: పవిత్రమైన రంజాన్ పురస్కరించుకుని గురువారం ముస్లింలు ఈద్-ఉల్-ఫితర్ ఘనంగా జరుపుకొన్నారు. ముస్లింలకు ప్రీతిపాత్రమైన రంజాన్ రావడంతో ప్రత్యేకత సంతరించుకుంది. నెలరోజుల పాటు చేసిన ఉపవాసాలు ముగియడంతో స్థానిక నర్సీపట్నంరోడ్‌లోని ఈద్గా మైదానంలో పత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రంజాన్‌లో భాగంగా స్థానిక మార్కెట్‌వీధిలో ఉన్న మసీదును విద్యుద్దీపాలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ముస్లిం సోదరులందరూ మసీదు వద్దకు చేరుకుని ఒకరికిఒకరు శుభాకాంక్షలు చెప్పుకున్నారు. దీంతో ఆ ప్రాంతమంతా పండగ వాతావరణం నెలకొంది. ముస్లింలు నూతనవస్త్రాలు ధరించి బంధువులు, స్నేహితులు స్వీట్లు పంపిణీ చేశారు.

గండేపల్లి, జగ్గంపేటలో...

గండేపల్లి, జగ్గంపేట: గండేపల్లి, జగ్గంపేట మండలాల్లో రంజాన్ వేడుకను పురస్కరించుకుని మసీదుల్లో గురువారం ముస్లింలు భక్తిశ్రద్ధలతో ప్రార్థలను నిర్వహించారు. జగ్గంపేటలో ఇమామ్ మహమ్మద్ అజ్మల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా వక్ఫ్‌బోర్డు మాజీ చైర్మన్ గఫూర్, మసీదు ప్రెసిడెంట్ షేక్ సలీం, ఎండీ కాజా సయ్యద్ బాజీ, షేక్ వల్లి, గౌస్ మొహిద్దీన్, జాఫర్ షా, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

తుని: ముస్లి సోదరులు ఎంతో నిష్ఠతో ఉపవాస దీక్షలు చేసి అల్లా కృపకు పాత్రులు కావాలని కఠిన నియమాలను పాటించి గురువారం రంజాన్ పండగను ఘనంగా జరుపుకొన్నారు. జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న ఈద్‌గా (వేదిక)లో తుని పట్టణంతో పాటు కోటనందూరు, తొండంగి, తుని మండలాలకు చెందిన ముస్లింలు హాజరయ్యారు. స్థానిక జామియా మసీదు ఇమామ్ కబీరుద్దీన్ నమాజ్ చేయించారు. ప్రతి కుటుంబం ఆనందంగా ఉండాలని ప్రార్థనలు చేశారు. పలువురు ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

గోకవరంలో..

గోకవరం: మండలంలో రంజాన్ పండగను ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. గోకవరంలో జామియా, జుమ్మా మసీదుల్లో ఉదయం నుంచి ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఈవేడుకల్లో చిన్నా, పెద్దా అంతా సందడి చేశారు.

ఘనంగా మహాత్మా జ్యోతిరావుఫూలే జయంతి



ఏలేశ్వరంలో జ్యోతిరావుఫూలేకు నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



తునిలో జ్యోతిరావు ఫూలేకు నివాళులు అర్పిస్తున్న నాయకులు



ప్రత్తిపాడులో మహాత్మా జ్యోతిరావు ఫూలే విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నేతలు

ఏలేశ్వరం: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావుఫూలే జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో స్థానిక కోనేటిబడి వద్ద పూలే విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతిరావు పూలే సేవలు అపూర్వమన్నారు. నేటి యువత ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. జ్యోతిరావుఫూలే ఆశయాలను కొనసాగిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు సామంతుల సూర్యకుమార్, శిడగం వెంకటేశ్వరరావు, దళే కిషోర్, సుంకర రాంబాబు, పైల విజయ్‌కుమార్, డేగల వెంకటరమణ, కోరాడ ప్రసాద్, జువ్విన వీర్రాజు, వాగు బలరామ్ తదితరులు పాల్గొన్నారు.

గండేపల్లి, జగ్గంపేట : జ్యోతిరావుఫూలే జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. జగ్గంపేటలో ప్రభుత్వ పాఠశాల సమీపంలో ఉన్న ఆయన విగ్రహానికి సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఒమ్మి రఘురాం, జనసేన జగ్గంపేట ఇన్‌చార్జి తుమ్మలపల్లి రమేష్, ఆయన విగ్రహానికి పూలమాలల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఇరువర్గాలకు చెందిన పార్టీ నేతలు పాల్గొన్నారు. గండేపల్లిలో మండల కోఆప్షన్ సభ్యులు సుదర్శనం శామ్యూల్ తదితరులు నివాళులర్పించారు.

తుని: స్థానిక పార్కు సెంటర్లో మహాత్మా జ్యోతీరావు పూలే జయంతినిబీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బీసీ ఐక్యవేదిక అధ్యక్షుడు పక్కుర్తి గోవిందరావు, గౌరవ అధ్యక్షుడు డాక్టర్లు నేరెళ్ల సత్యనారాయణ, కర్రెళ్ల గణపతిరావు, వైఎస్సార్ సీపీ తుని నియోజకవర్గ అధ్యక్షుడు ఏలూరి బాలు, తుని పట్టణశాఖ పార్టీ అధ్యక్షుడు రేలంగి రమణాగౌడ్‌లు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బీసీ నాయకులు పోతల రమణ, షేక్ ఖ్వాజా, దుంగల నాగేశ్వరరావు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఘనంగా జ్యోతీరావు పూలే జయంతి

ప్రత్తిపాడు: మహాత్మా జ్యోతీరావు పూలే జయంతి వేడుకలు ప్రత్తిపాడులో గురువారం ఘనంగా జరిగాయి. స్థానిక గాంధీ సెంటర్ వద్ద మహాత్మా జ్యోతీరావు పూలే విగ్రహానికి సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ కేంద్ర కమిటీ సభ్యుడు బుగత బంగార్రాజు పూలమాల వేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో లిబరేషన్ రాష్ట్ర కమిటి సభ్యులు కె.జనార్దన్, మానుకొండ లచ్చబాబు, జిల్లా కమిటి సభ్యుడు వాడబోయిన శివ తదితరులు పాల్గొన్నారు. పీసీసీ సభ్యుడు ధరణాలకోట శ్రీను ఆధ్వర్యంలో జరిగిన పూలే జయంతి వేడుకల్లో గనిశెట్టి పాదాలు, షేక్ అంకాసాహెబ్, కందిమళ్ళ సామ్యేలు తదితరులు పాల్గొన్నారు. స్థానిక జ్యూడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు ప్రాంగణంలోని బార్ కార్యాలయంలో బార్ ప్రధాన కార్యదర్శి బొంగుళూరి మధుబాబు పూలే చిత్ర పటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో బార్ సీనియర్ న్యాయవాదులు అనిసింగరాజు కుక్కుటేశ్వరరావు, రమణం వీరవెంకట రావు, రాజాల చిట్టిబాబు, రాయి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.